


యధా స్థానంలో అదే డాక్టర్లు
- అలాంటప్పుడు ట్రాన్స్ఫర్లు ఎందుకు?

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -59 శనివారం 3 మే 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# అమరావతి ఒకశక్తి

చిరకాల స్వప్నం
అమరావతి సాకారం కాబోతోంది
స్వర్ణాంధ్ర నిర్మాణానికి
అమరావతి ఎంతో కీలకం
అమరావతి అంటే ఒకనగరం కాదు...ఒక శక్తి
ఇవన్నీ ఎపి ప్రగతికి..
వికసిత్ భారత్‌కు పునాదులు
అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నరగంగా ఆవిర్భవిస్తుంది
చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట
అమరావతికి అన్ని విధాలా
అండగా ఉంటానని హామీ

2లో.

## అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ

## 60వేలకోట్ల పనులకు శంకుస్థాపనలు



ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు.



## సోనియా రాహుల్‌లకు ఢిల్లీ కోర్టు నోటీసులు

- నేషనల్ హెరాల్డ్ కేసులో నోటీసులు జారీ



2లో

## ఎసిబి కస్టడీకి మాజీ ఈఎన్‌సి హరిరామ్

అవకతవకలపై కూపీ లాగనున్న ఎసిబి

2లో.

## దోస్త్ నోటిఫికేషన్ విడుదల

### నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ



హైదరాబాద్, **మే2(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి 'దోస్త్' నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మూడు విడతల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించారు. మొదటి దశలో మే 3 నుంచి 21 వరకు మొదటి ఫేజ్ దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. మే 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. మే 29న మొదటి ఫేజ్ సీట్ల కేటాయింపు చేస్తారు. రెండోదశలో మే 30 నుంచి జూన్ 8 వరకు దరఖాస్తుల స్వీకరణ చేపడతారు. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 13న సీట్ల కేటాయింపు ఉంటుంది. మూడోదశలో జూన్ 13 నుంచి 19 వరకు దరఖాస్తుల స్వీకరణ. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 23న సీట్ల కేటాయింపు పూర్తి చేస్తారు. జూన్ 30 నుంచి డిగ్రీ కళాశాలల్లో తరగతులు ప్రారంభం అవుతాయి.

## తీర్పు కోసం వత్తిడి చేయొద్దు

### గ్రూపు1 నియామకాలపై హైకోర్టు




## ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు..

ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు..
ఈనెల 5 నుంచి 20వ తేదీ వరకు 28 మండలాల్లో భూభారతి..

**నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు**
**జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ లో**
**రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**



**(హైదరాబాద్):మే2(జర్నలిస్ట్ వార్త):** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ.హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు

# ప్రతీకార చర్య ఏది?

మోడీ చిత్తశుద్ధిపై సిడబ్లూసి సందేహాలు
పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల వేళ..
కేంద్రప్రభుత్వ నిర్ణయం విస్మయకరం
ఇప్పటి వరకు ఎటువంటి ప్రతిపాదనలు
రాలేదు కేంద్రం వెంటనే స్పందించి
పాక్‌ను ఏకాకిని చేయాలి
జాతియావత్తు సమైక్యంగా స్పందిస్తుంది
ఇది రాజకీయాలకు సమయం కాదు
విద్వేషకర, విభజిత రేఖలకు దిగరాదు
భారత్ ఐక్యంగా నిలుస్తుందని చాటి
చెబుదాం తక్షణ చర్యతోనే ఉగ్రవాదానికి
తగు జవాబు సిడబ్లూసిలో తీర్మానం



న్యూఢిల్లీ **మే2(జర్నలిస్ట్ వార్త):** పహల్గాం ఉగ్రదాడులు తరువాత పాకిస్థాన్‌తో తెగిన దౌత్య సంబంధాలు, దేశంలో కులగణనకు కేంద్ర నిర్ణయం వంటి కీలక పరిణామాల మధ్య శుక్రవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ జరిగింది. చివరిలో పహల్గామ్ పేరిట తీర్మానం వెలువరించింది. పార్టీకి చెందిన ఈ అత్యంత సమున్నత విధాన నిర్ణయాక విభాగం అయిన సిడబ్లుసి భేటీకి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జు న ఖర్గే సారధ్యంలో సమావేశం జరిగింది. ముందుగా పహల్గాం ఉగ్రదాడి , అనంత ర పర్యవసానాలపై కార్యవర్గం దృష్టి సారించింది. పహల్గాం ఉగ్రదాడి జాతీయ భద్రతకు సంబంధించి అత్యంత కీలకం. ఈ విషయంలో భారత ప్రభుత్వం తీసుకునే ఎటువంటి కీలక నిర్ణయం అది ఎంత తీవ్రతరమైనా తమ పార్టీ మద్దతు పూర్తిగా ఉంటుంది. జాతీయ భద్రతా రక్షణ విషయాలలో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాం గ్రెస్ వ్యవహరిస్తుందని ఖర్గే మీడియాకు తెలిపారు.



## కాళేశ్వరంపై ఎన్‌డిఎ నివేదిక అధ్యయనానికి ఐదుగురితో కమిటీ

హైదరాబాద్: **మే2(జర్నలిస్ట్ వార్త):** క్రాళేశ్వరం ప్రా జెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఎ) నివేదికను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో ని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిలపై నే షనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఎ) నివేది క అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురు ఉన్నతాధికారులతో కమిటిని ఏర్పాటుచేసింది. ఈమేరకు నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జ ఉత్తర్వులు జారీచేశారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన అధ్యయన కమిటిలో నీటిపారుదలశాఖ ఈఎన్‌సి(జనరల్), ఈఎన్‌సి(ఒఅండ్‌ఎం), రామగుండం చీఫ్ ఇంజినీర్, చీఫ్ ఇంజినీర్ సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్, చీఫ్ ఇంజినీర్ క్వాలిటీ కంట్రోల్ ఉన్నారు. కమి టిలోని ఈ ఐదుగురు అధికారులు స్వయంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిలను సం దర్శించి నిశితంగా పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించింది. బ్యారేజిల పరిరక్షణ, స్ట్రక్చరల్ ఇంటిగ్రిటిలను ప్రత్యేకంగా పరిశీలించాలని, సమగ్రంగా అధ్యయన నివేదికను ప్రభుత్వానికి అందించాలని స్పష్టం చేసింది.

# మండలాల వారిగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి

- 15 రోజులపాటు ఈ నిర్వాహన కొనసాగించాలి
- మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి
- భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి
- నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి
- అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి







**వరంగల్/మే 2(జర్నలిస్ట్ వార్త):** భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లాలలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలన్నారు. భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు.భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు.భూ సర్వేకు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు.

**నీట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించాలి**

నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు.

**పోలీస్ బందోబస్తుతో మధ్య ప్రశ్న పత్రాలను తరలించాలి**

ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు కట్టేలా చూడాలని అన్నారు. పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.

**అర్హుల జాబితా ప్రకటించి ఇళ్ళ నిర్మాణ పనులు ప్రారంభించాలి**

హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కే రామ కృష్ణారావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు.

**పరీక్షా నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**

మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పునరావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. ఈ వీడియో సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, డీఈఓ జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్య పాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన వరంగల్ కుడా చైర్మన్



**వరంగల్/మే 2(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లాలోనిగీసుగొండ మండలం నందనాయక్ తండా గ్రామానికి చెందిన బాదావత్ రవి నాయక్ కుమారుని వివాహ వేడుకలకు శుక్రవారం వరంగల్ జిల్లా కు చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శు భాకాంక్షలు తెలిపారు. వారి వెంట కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలిని పరామర్శించిన వరంగల్ కుడా చైర్మన్



**వరంగల్/మే 2(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లాలోనిసంగెం మండలానికి చెందిన నాయకులు మెట్టుపెల్లి రమేష్ సతీమణి అనారోగ్యంతో హనుమకొండలోని రిలీఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం సమాచారం తెలుసుకున్న న్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆమె చికిత్స పొందుతున్న హాస్పిటల్ చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని పరామర్శించి ఓదార్చారు. అనంతరం హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శంకరాచార్య, రామానుజాచార్యుల జయంతి

### - పాల్గొన్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**వరంగల్/మే 2(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా చారిత్రాత్మక దేవాలయం వెయ్యి స్తంభాల గుడి కుడా గార్డెన్ లో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి, ధన్వంతరి సేవా సమితి సంయుక్త నిర్వహణలో శ్రీ శంకరాచార్య, శ్రీ రామానుజాచార్యుల జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, ధన మంత్రి సేవా సమితి అధ్యక్షులు విజయ్ కుమార్ ఆచారితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ అద్వైత, విశిష్టాద్వైత సిద్ధాంతాలు, హిందూధర్మ పరిరక్షణకు వారు చేసిన సేవలు అమోఘమన్నారు. వారు చూపిన సిద్ధాంతాలను అనుసరించాల్సిందిగా వారు కోరారు. అనంతరం బ్రాహ్మణులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి గౌరవ అధ్యక్షులు వెంకట సత్యమోహన్ శర్మ, ప్రముఖ సంస్కృత పండితులు, సముద్రాల శఠగోపాచార్యులు, బ్రాహ్మణులు, వైష్ణవులు మహిళలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కి సేవ చేయడం అభినందనీయం.

### -నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట/మే2(జర్నలిస్ట్ వార్త):** గ్రామాభివృద్ధి కి సేవ చేయడం అభినందనీయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం దుగ్గొండి మండలం బంధం పల్లె గ్రామానికి చెందిన పోరెడ్డి లక్ష్మా రెడ్డి–సుభద్ర పదవి విరమణ కార్యక్రమానికి హాజరై సన్మానించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరెడ్డి లక్ష్మారెడ్డి ములుగు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారని ,ఆయన గ్రామ అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు భవిష్యత్తులో ఆయన సేవలు చాలా అవస రమన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ ,జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి ,దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు ,యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ ,యూత్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ ,మాజీ సర్పంచ్ ఇంగోలి రాజేశ్వరరావు ,ఎం సి డైరెక్టర్ ధంజా నాయక్ బ్లాక్ ,యూత్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ ,మండల యూత్ నాయకులు కోరే రాజేష్ కొలుగూరి సుమంత్ మట్ట స్వామి బండారి ప్రకాష్ కూర తోట సురేష్ ఎర్రల కమలాకర్ బత్తిని మహేష్ లోన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## పౌర హక్కుల కు భంగం కలిగించొద్దు

### - తహసీల్దార్ ఎం శ్రీనివాస్



**రాయపర్తి/ మే2(జర్నలిస్ట్ వార్త):** సమాజంలో ఎవ్వరూ హక్కులకు భంగం కలిగించొద్దని మండల తహసీల్దార్ ఎం శ్రీనివాస్ అన్నారు.శు క్రవారం మండలంలోని కొత్తూరు గ్రామంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో పౌర హక్కుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర హక్కుల కు భంగం కలిగించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.సమాజంలో అందరూ సమానమేనని,అందరూ కలసిమెలసి ఉండాలని అన్నారు. పెద్దమ్మ తల్లి బోనాల సందర్భంగా జరిగిన సంఘటన దృష్ట్యా గ్రామంలో పౌర హక్కులపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి కిషన్, వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు, ఎస్ ఐ శ్రవణ్ కుమార్,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ జిల్లా మానిటరింగ్ సభ్యులు బిర్రు మహేందర్,మండల ఆర్ఐ లు చంద్రమోహన్,సంధ్యారాణి,మ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు ఐత జంపి,ఐత రాంచందర్,యాకయ్య,సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం : అన్ని కులాలు సమానత్వం కలిగి ఉండాలి

### - బిర్రు మహేందర్ మాదిగ ఎస్సీ ఎస్టీ మానిటర్ కమిటీ సభ్యులు, ఎంఆర్పిఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి









రాయపర్తి/మే 2(జర్నలిస్ట్ వార్త): సమాజంలో అన్ని కులాలు సమానత్వం కలిగి ఉండాలని ఎస్సీ ఎస్టీ మానిటర్ కమిటీ సభ్యులు, ఎంఆర్పిఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. శుక్రవారం రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం స్థానిక తహశీల్దార్ అధ్యక్షత నిర్వహించగా ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట సీఐ, రాయపర్తి ఎంపీడీఓ, బిర్రు మహేందర్ మాదిగ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ వరంగల్ జిల్లా ఇన్చార్జి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తూరు గ్రామంలో ఇటీవల ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి పండుగలో ముదిరాజు కులానికి చెందిన భీమని నరేందర్ కుమారులు భీమని రాజు రాకేష్ ఇద్దరు అన్నదమ్ములు ముదిరాజ్ కులానికి చెందినవారు. వారిద్దరూ ఎస్సీ మాదిగ దళిత కుటుంబానికి చెందిన ఆడబిడ్డలను ప్రేమ వివాహం చేసుకున్నారు. మాదిగ కులానికి చెందిన అమ్మాయిలను పెళ్లి చేసుకున్నారు కాబట్టి వారికి దేవాలయ ప్రవేశం చేయరాదని ఆ కుల పెద్దలు అడ్డుకున్నారు. ఈ విషయమై ఆదే రోజు స్థానిక ఎస్సై, ఎంఆర్పిఎస్ నాయకులు ఆ గ్రామాన్ని సందర్శించి, కుల పెద్దలతో మాట్లాడి వారి సమక్షంలోనే దేవాలయ ప్రవేశం చేయించి మస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఈ గ్రామంలోని అన్ని కులాలు, మతాలు సమానత్వం కలిగి ఉండాలని సూచించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో స్వేచ్ఛ సమానత్వం వంటి అంశాలను చేర్చారు. కాబట్టి అందరూ సమానులే, ఒక కులం ఎక్కువ కాదు, మరొక కులం తక్కువ కాదన్న సంగతి ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలన్నారు. కుల వివక్షతను రూపుమాపాలంటే కులాంతర వివాహాలు చేసుకుని సమాజానికి ఆదర్శంగా నిలబడాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. ఇప్పటికైనా స్వేచ్ఛ సమానత్వం కలిగి జీవించేలా ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. ఎవరైనా కులం పేరుతో రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహేందర్ మాదిగ కోరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ మాదిగ, రాయపర్తి మాజీ ఎంపిటిసి రామచంద్ర మాదిగ, అయిత రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అయిత జంపి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాయపర్తి మండలం అధ్యక్షులు రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మాదిగ, స్థానికులు యాకయ్య మాదిగ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యాకయ్య మాదిగ, టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సినపల్లి రమేష్ మాదిగ, దిలీప్ మాదిగ, కారోబార్ సురేష్ మాదిగ, ఏఎన్ఎం ఆశ వర్కర్లు, డీలర్లు, హై స్కూల్ హెచ్ఎం, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు

## - పట్టు వస్త్రాలు సమర్పించిన జిడబ్ల్యు ఎంసీ చైర్ పర్సన్, హనుమకొండ జిల్లా కలెక్టర్





**వరంగల్/మే 2(జర్నలిస్ట్ వార్త):** భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు శుక్రవారం నాటికి నాలుగవ రోజు చేరుకున్నాయి. ఈ సందర్భంగా శంకర జయంతి సందర్భముగా ఉదయం ఉష:కాలార్చన పూర్తయిన అనంతరం జగద్గురు శంకరాచార్య జయంతిని వైభవంగా నిర్వహించారు. అనంతరం చతు: స్థానార్చన, ఉత్సవాంగ నిత్యబలి పూర్తిచేసి అమ్మవారిని దుర్గామాతగా అలంకరించారు. సింహవాహనం మీద ఊరేగింపు చేసి, సాయంకాలం గజవాహనంపై శ్రీలక్ష్మీమాతగా అలంకరించారు. ఊరేగించి దేవస్థాన ప్రాంగణంలో సుందరంగా నిర్మించిన కళ్యాణ మండపంలోకి శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ సుందర మూర్తులను వేంచేపు చేసి, కళ్యాణోత్సవాన్ని అధికారులు, అర్చకుల ఆద్వర్యంలో అర్చకుల పరస్పర సమన్వయంతో నిర్వహించారు. నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఉభయదాతలైన కమ్మసేవా సంఘం, వరంగల్ వారు పూజాదికములు నిర్వహింపజేసిన అనంతరం మధ్యాహ్నం దాదాపు 3000 మందికి అన్నదానం నిర్వహించారు. భక్తులు వేలాదిగా గుడికి పోటెత్తారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులలో హైదరాబాదు కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్, డెల్హుక్నగర్ కమ్మసేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.వి. కృష్ణప్రసాద్, తెలంగాణా రాష్ట్ర కమ్మ సేవా సంఘం కోశాధికారి రత్నాకర్ రావు, వరంగల్ జిల్లా కమ్మకుల ప్రముఖులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అమ్మవారికి అభిషేకం అనంతరం ముత్తయిదువులు సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవం సాయంకాలం గం? 07-00లకు ప్రారంభమైంది. చతుర్దశ భువనాధీశ్వరుడు అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు, దేవదేవుడు



జగద్రక్షణార్థము సకల దేవతలు, శివ భక్తుల యొక్క ఆయురారోగ్య ఐశ్వర్యముల అభివృద్ధి సకలాభ్యుదయ నిశ్రేయసముల కొరకు అవతరించిన భద్రేశ్వరునికి వివాహాంగ భూతముగా ద్వితీయ స్వర్ణయజ్ఞోపవీతమును సమర్పించారు. అనంతరం మదర్థం కన్యాం వృణీధ్వం అని ఎనమండుగురు బ్రాహ్మణులను దక్షిణ ఇచ్చి, పర్వతరాజు వద్దకు పంపగా కన్యాదాతలకు బ్రాహ్మణులు వరుని మూడుతరాల ముందు వంశ చరిత్ర వివరించి, కన్యను అర్థించి కన్యాదాత తన పూర్వజుల మూడుతరాల వంశ చరిత్రను వివరించి కన్యను వరింపుడు అని బ్రాహ్మణులను ప్రార్థించిన పిమ్మట లోక కళ్యాణము గూర్చి వరించుచున్నామని బ్రాహ్మణులు అంగీకరించినట్లు జరిపిన తంతు భక్తులను ఆకట్టుకుంది. అవుడు కన్యాదాత అయిన పర్వతరాజు జగద్రక్షుడైన భద్రేశ్వరుడను పేరుగల శివుని కొరకు నా కన్యను ఇచ్చుచున్నాను. అని వాగ్దానము చేయగా కన్యాదతచే వరపూజ, మధుపర్కవిధి నిర్వహించి వరుని కాళ్ళు కడిగి కన్యాదానము మహా సంకల్ప పఠన పూర్వకంగా జరిపి మంగళాష్టకముల చూర్ణిక పఠించి వధూవరులు ఒక శిరస్సుపై మరియొకరు గుడజీరక మిశ్రమము (జిలకర్ర, బెల్లం) నుంచుకొని సుముహూర్తము జరుపబడిన అనంతరం యోక్త్ర మంగళ్యధారణము అక్షతారోపణము (తలంబ్రాలు) ఇత్యాది భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ ఘట్టాన్ని అర్చకులు సుస్వర మంత్రోచ్చారణ జరుపుతుంగా ప్రధానార్చకులు భద్రకాళి శేషు, ముఖ్యఅర్చకులు చెప్పెల వెంకటనాగరాజ శర్మ, వేదపాఠశాల అధ్యాపకులు తాతాభట్ల నర్సింహశర్మ, స్మార్త విశారదా గణేశ ఆత్రేయ శర్మచే నిర్వహింపబడిన కళ్యాణోత్సవ తంతు తంతు భక్తులకు నేత్రోత్సవాన్ని కలిగించింది. ఈ సందర్భముగా ప్రముఖ అద్వైత వేదాంత శాస్త్ర పండితులు వేదరత్న బ్రహ్మశ్రీ మంగళంపల్లి వేణుగోపాల శర్మ, కరీంనగర్ జరిపిన శివకళ్యాణ వైభవము ప్రవచనము శ్రోతలను అలరింపజేసింది. ప్రకృతి సిద్ధమైన భద్రకాళీ దేవస్థాన వాతావరణం ఆలయ ప్రాంగణంలో ఒకవైపు, అర్చకులు నిర్వహించే తంతు వేదమంత్రాలు ఇంకొకవైపు వేణుగోపాల శర్మ ప్రవచనం మిరుమిట్లు గొలిపే విద్యుదీపకాంతులు మాటల్లో చెప్పడానికి అందని ఒక దివ్యమైన మధురానుభూతిని భక్తులకు ప్రసాదించింది.

### పట్టు వస్త్రాల సమర్పణ

భద్రకాళి దేవాలయంలో జరుగుతున్న కళ్యాణ మహోత్సవ వేడుకలకు వరంగల్ జిడబ్ల్యూ ఎంసి చైర్ పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య హాజరైనారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవ వేడుకలకు కట్టు వస్త్రాలను సమర్పించి, భద్రకాళి అమ్మవారు కృపకు పాత్రులైనారు. ఈ కళ్యాణోత్సవం అనంతరం రుచికరమైన విందు భోజనం భక్తులందరికీ కళ్యాణ ప్రసాదముగా అందజేశారు. కళ్యాణోత్సవ వేదిక అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దారు. వివిధ రకాల పూలు, మామిడాకులు, కొబ్బరిమట్టలు, అరటిచెట్ల అలంకరణలతో శోభాయమానంగా స్వీకరించిన నిర్వాహకులను భక్తులు ప్రశంసించారు.

# అంగవైకల్యం శరీరానికి మాత్రమే మనస్సుకు కాదు

## - రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**ములుగు/మే 2(జర్నలిస్ట్ వార్త):** అంగవైకల్యం అనేది కేవలం శరీరానికి మాత్రమే, మనస్సుకు కాదని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా సంక్షేమ అధికారిణి కే. శిరీష అధ్యక్షతన మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాలకు చెందిన నలుగురు దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు సకలాంగులకు ఏమాత్రం తీసిపోరని, వారు ఇంకా విభిన్న సామర్థ్యాలను కలిగి ఉంటారని కొనియాడారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో, సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే దివ్యాంగులకు ఉపాధి కల్పించడంలో భాగంగా వారికి ఉద్యోగ అవకాశాల కొరకు ఏ ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా వారికోసమే ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేసుకుంటే వారి అర్హతలకు తగిన ఉద్యోగం లభించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో మన ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమం కోసం వారి సాధికారతే లక్ష్యంగా వినూత్న కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగుల చేతికి ఊతకర్రలా మన ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, దివ్యాంగులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకంలో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సహకారం అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం
ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా మాట్లాడుతూ దివ్యాంగులకు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఈ సహాయ ఉపకరణాలను ఉచితంగా అందించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. దివ్యాంగులు, ఈ సహాయ ఉపకరణాలను సక్రమంగా వినియోగించుకొని తమ వైకల్యాన్ని అధిగమించాలని సూచించారు. అనంతరం వెంకటాపూర్ మండలం లోని ఇ%శీ%చర్ల గ్రామానికి చెందిన బళ్ల సంజయ్, గోవిందరావుపేట మండలంలోని కర్లపల్లి గ్రామానికి చెందిన నాగయ్య, పసర గ్రామానికి చెందిన కృష్ణ, కందికట్ల సాంబయ్య అనబడే 90% వికలాంగత్వం కలిగిన ఈ నలుగురు దివ్యాంగులకు 2 లక్షల రూపాయల విలువైన బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ఇతర శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, దివ్యా%శీ%గుల సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.ద

# యధా స్థానంలో అదే డాక్టర్లు

## - అలాంటప్పుడు ట్రాన్స్ఫర్లు ఎందుకు?





**వర్ధన్నపేట/మే 2(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ బాధ్యతలను డాక్టర్ నరసింహ స్వామి శుక్రవారం చేపట్టారు. ఈ డాక్టర్ గతంలో ఇదే బాధ్యతలను నిర్వర్తించారు. ఆయనతోపాటు మరికొందరు డాక్టర్లు ట్రాన్స్ఫర్ అయ్యి వేరే ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఎంతో సమయం పట్టలేదు తిరిగి యధా స్థానానికి చేరుకున్నారు. ట్రాన్స్ఫర్స్ పేరుతో డాక్టర్లంతా అలా వెళ్లి ఇలా తిరిగి వస్తున్నప్పుడు ట్రాన్స్ఫర్స్ చేయడం ఎందుకు? అంటే వేరే హాస్పిటల్ లో పని చేయలేక పోతున్నారా? లేక ఇక్కడ వారికి ఉన్న సౌకర్యాలు ఏమిటి? ఎందుకు వర్ధన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ వదిలిపెట్టలేకపోతున్నారు? గతంలో వారు చేసిన సేవలు ప్రతిభను కనబరిచాయా? ఎందువల్ల పోయిన డాక్టర్లంతా తిరిగి యధా స్థానానికి చేరుకోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. వర్ధన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న వైద్యులందరికీ సొంత ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. అందువల్ల డాక్టర్లు షిఫ్టుల వారిగా ఉద్యోగాలు చేస్తున్నారు. ఒకే రోజు అందరు డాక్టర్లు వైద్య సిబ్బంది హాజరయ్యే ప్రసక్తి ఉండదు. ఎందుకంటే వారు ఏర్పరుచుకున్న సొంత హాస్పిటల్ లో సర్వీస్ ఇవ్వాలి కాబట్టి ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రికి హాజరు కావడం వీలు కాకుండా పోతుంది. అందువల్ల షిఫ్టులవారీగా ఉద్యోగాలు చేసుకోవడం అలవర్చుకున్నారు. సరిగ్గా మధ్యాహ్నం దాటితే డాక్టర్లు కనిపించే ప్రసక్తి ఉండదు. కాబట్టి అత్యవసర వైద్య సేవల కోసం వచ్చే బాధితులు పట్టణ కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ ఆశ్రయిస్తున్నట్లు సమాచారం ప్రచారంగా మారింది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**వర్ధన్నపేట/మే 2(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, రైతు నమోదు ప్రోగ్రాం ప్రాముఖ్యతపై చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి కె. అనురాధ, వర్ధన్నపేట డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు (ఏడిఏ) జి. నర్సింగం, డివిజన్ వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో శాస్త్రవేత్తల బృందాలు ఏర్పాటు కావాలి, గ్రామ రైతు వేదికలలో లేదా పంచాయతీ కార్యాలయాలలో ఈనెల 5వ, తేదీ నుంచి నుండి వచ్చే నెల 14వ తేదీ వరకు సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సమావేశాల ద్వారా రైతులకు వ్యవసాయ సంబంధిత నూతన పరిజ్ఞానం,



సాంకేతికత, పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు కలసి సమన్వయంతో పని చేయాలని అన్నారు.

### ప్రతీ రైతుకు ప్రత్యేక యూనిక్ ఐడీ

వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ వి. గోపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతు నమోదు కార్యక్రమం ద్వారా ప్రతీ రైతుకు ప్రత్యేక యూనిక్ ఐడి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ యూనిక్ ఐడి ద్వారా రైతుల సమాచారం



ఒకే వేదికపై ఉండి, ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాల లబ్ధి రైతులకు సులభంగా అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇద్దరు మాస్టర్ ట్రైనర్లుగా గుర్తించి, వారికి తగిన శిక్షణ ఇచ్చినట్లు సమావేశంలో వెల్లడించారు. చివరగా, రైతులు స్వచ్ఛందంగా తమ వివరాలను సమర్పించి, రైతు నమోదు కార్యక్రమంలో తప్పకుండా భాగస్వామ్యం కావాలని సూచించారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్/మే 2(జర్నలిస్ట్ వార్త):** ఈనెల 4వ, తేదీన జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణకు జిల్లాలో పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఓ ప్రకటనలో తెలిపారు. పోలీస్, విద్య, ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య, పోస్టల్, తదితర శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహణ, చేయనున్న ఏర్పాట్లు, భద్రత, తదితర అంశాలను గురించి కలెక్టర్ వివరించారు. ఈ





సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా తెలిపిన ప్రకారం ఈ నెల 4వ తేదీన జరిగే నీట్ పరీక్ష జిల్లాలో జవహర్ నవోదయ మామూనూరు ఒక పరీక్షా కేంద్రంను కేటాయించడం జరిగిందని, పరీక్షను 240 మంది అభ్యర్థులు రాయనున్నారని అన్నారు. పరీక్షా కేంద్రాలలోనికి ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 అనుమతిస్తారని పేర్కొన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కోరారు. 1:30 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారని, ఆ తరువాత పరీక్ష కేంద్రాలలోనికి అభ్యర్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరని పేర్కొన్నారు. ఈ పరీక్ష 4వ తేదీన (ఆదివారం)మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 5:00గంటల వరకూ జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను, బయోమెట్రిక్ హాజరు, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయాలన్నారు. నీట్ పరీక్ష నిర్వహణలో జిల్లాలో ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకొంటున్నట్లు. పరీక్ష రాసే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తమ వెంట తీసుకురావద్దన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో లేటెస్ట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఉండాలని, అదనంగా మరొక ఫోటోను వెంట తెచ్చుకోవాలన్నారు. అదేవిధంగా అభ్యర్థులు లేటెస్ట్ ఫోటో ఉన్న ఐడి ప్రూఫ్ లను తెచ్చుకోవాలని కలెక్టర్ కోరారు.

# విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలి

## - లక్ష్యాలను చేరుకోవడానికి కష్టమైన ఇష్టపడి చదవాలి - విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

## - రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు/మే 2(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో విద్య వైద్యాన్ని అనుకున్న స్థాయిలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు సంస్కారం నేర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రతి వ్యక్తి అనుకున్న లక్ష్యాలను ఛేదించడానికి కష్టమైన సరే ఇష్టపడి విద్యను అభసించాలని అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఇంటర్మీడియట్, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడంతో గిరిజన విద్యార్థుల అభినందన సభ ఐటిడిపిఓ చిత్ర మిశ్రా అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎనిమిదవ స్థానంలో నిలవడం సంతోషకరమైన విషయమైనప్పటికీ రానున్న పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని కోరారు. ఉన్నత చదువులు చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందినప్పటికీ గిరిజన ప్రాంతాలలో నిరక్షరాస్యత రూపొందించి అక్షరాస్యత పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. పట్టుదలతో



విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రాష్ట్రంలో విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు సైతం తాము సాధించే విద్యను ఎంచుకోవాలని, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారికి ప్రత్యేకంగా స్కాలర్షిప్ లు అందిస్తున్నామని వివరించారు. ఎంత చదివినా విద్యార్థిని విద్యార్థులు ఆత్మగౌరవం, ఇతరులను గౌరవించడం నేర్చుకోవాలని, ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యని అభ్యసించాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తప్ప దారి పట్టకుండా ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యను అభ్యసించాలని, జిల్లాలో గిరిజన గిరిజన ప్రాంతాలలో విద్యను బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకునే ముందు పోతున్నామని తెలిపారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని దానికి నిదర్శనమే ప్రస్తుత మంత్రి సీతక్క డబుల్ పి హెచ్ డి చేయడం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి



విద్యార్థి పనిచేయాలని, తాను సైతం పేదరికం నుండే వచ్చి నేడు కలెక్టర్ గా కొనసాగుతున్నానని వివరించారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు. ముందుగా జిల్లాలోని తాడ్వాయి, జగ్గన్నపేట ఆశ్రమ జూనియర్ కళాశాలలో 22 మంది లెక్చరర్స్ కు గత మూడు సంవత్సరాల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న దృశ్య మంత్రి ప్రత్యేక చొరవ చూపి పెండింగ్ జీతాన్ని ఇప్పించినందుకు గాను కృతజ్ఞతగా మంత్రి సీతక్కను లెక్చర్లు సన్మానించారు. అనంతరం జిల్లాలోని ఆశ్రమ పాఠశాల హాస్టల్ లలో విద్యనభ్యసించి 541 మార్కులు పొంది టాపర్లుగా నిలిచిన 12 విద్యార్థిని విద్యార్థులకు మంత్రి శాలువాతో సన్మానించారు. ఐటీడీఏ పరిధిలో డ్రైవర్ ఎంపవర్మెంట్ స్కీమ్ లో భాగంగా దరఖాస్తు చేసుకున్న 9 మంది గిరిజన యువతకు డ్రైవింగ్ ట్రైనింగ్ ఇచ్చి లైట్ మోటార్ వెహికల్ లెర్నింగ్ లైసెన్స్ మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, డి డి పోచం, ఎస్ ఓ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, లెక్చర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా మజ్దూర్ సెల్ (ఆర్గనైజేషన్) రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన మద్దిశెట్టి



**కొత్తగూడెం/మే2(జర్నలిస్ట్ వార్త):** భారతీయ జనతా మజ్దూర్ సెల్ (ఆర్గనైజేషన్) రాష్ట్ర అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకొని, ఇంతకాలం పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తూ, ముందుకు సాగుతున్న మద్దిశెట్టి సామేలు అమిత్ షా యూత్ బి గ్రేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జిగా పోయిన నెల 30 తేదీన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు జాతీయ అధ్యక్షులు డా. ఎస్.కె. శుక్లా మీదుగా బాధ్యతలు తీసుకొని, ముందుకు సాగుతున్న మద్దిశెట్టి సామేలు ఒకేసారిరెండు పదవులు కొనసాగించకూడని నిబంధన వలన జాతీయ అధ్యక్షులు ఆదేశాల మేరకు బీజేఎంసీ రాష్ట్ర పదవికి శుక్రవారం రాజీనామా చేశామని, కార్యకర్తల సమక్షంలో మద్దిశెట్టి సామేలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజులపాటి ఐలయ్య,పొనకా రాందాస్, మాలోత్ కోటేష్, పలగాని శ్రీనివాసరావు, సురే సీతారాములు, మాలోత్ రమేష్, గాదె సత్యనారాయణ, పరస సతీష్ బాబు, ఈసం నాగలక్ష్మి, సున్న ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25000/- నష్ట పరిహారం అందించాలి

**- మాజీ పాక్స్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**

**షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి**

**-మిల్లర్లు రైతులకు సహకరించాలి**



**గణపురం/మే2(జర్నలిస్ట్ వార్త):** పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25000రూపాయలు నష్ట పరిహారం అందించాలనిమాజీ పాక్స్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూషరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,మిల్లర్లు రైతులకు సహకరించాలన్నారు.అకాల వర్షం కారణంగా మండలంలో వరి పంట పూర్తిగా దెబ్బతిందని , పంట చేతికచ్చే సమయానికి రైతులపై పకృతి విలయతాండవం చేసిందని, రెండు రోజులుగా కురిసిన వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం ఇ పరిస్థితులను విపత్తుగా పరిగణలోకి తీసుకొని నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 25000/- అందించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా అధికారులు, జిల్లా మంత్రి చొరవ తీసుకుని రైతులను ఆదుకోవాలని అన్నారు..కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.మిల్లర్లు రైతులకు సహకరించాలని, సివిల్ సప్లై అధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ రైతులకు భరోసా కల్పించాలని పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు.

## అకాల వర్షాల వల్ల కౌలు రైతుల ఆవేదన

**-ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలి**





**గణపురం/మే2(జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలో బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి చేతికి అంది వచ్చిన పంట పొలాలు నీట మునిగి కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గణపురం మండలానికి చెందిన కౌలు రైతు గుర్రం తిరుపతి గౌడ్ అనే రైతు 10 ఎకరాల లో వరి పంట సాగు చేయడం జరిగింది మొన్న కురిసిన అకాల వర్షం కారణంగా వరి పంట మొత్తం నీట మునిగి నష్టం వాటిల్లిందని కౌలు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులు పంట పొలాలకు ఎంతో పెట్టుబడి పెట్టి కష్టపడి పండిస్తున్న పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షం వల్ల నష్టాలు జరిగే కౌలు రైతులు పెట్టిన పెట్టుబడి చేతికి అందక అప్పుల పాలు అవుతున్నారు అని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులను ఆదుకోవాలి అని తెలిపారు

## డాక్టర్ మట్టా దయానంద్ ని మర్యాదపూర్వకంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తల్లాడ/మే2(జర్నలిస్ట్ వార్త):**
సత్తుపల్లి పట్టణం శుక్రవారం నాడు ఎం ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగించిన మీటింగ్ అనంతరం వేంసూర్ రోడ్ లో గల రాణి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ని మర్యాదపూర్వకంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. అనంతరం తల్లాడ మండల రాజకీయాల విశేషాలు గురించి ఈ సమావేశంలో తల్లాడ అభివృద్ధి గూర్చి మట్టా దయానంద్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , దీవెల కిష్టయ్య, గుర్రం శ్రీను, కటికి కిరణ్ కుమార్, వారాల అజయ్, గోపాలరావు, నాగేశ్వరరావు బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన

## సత్తుపల్లి ఎమ్మెల్యే దయానంద్, ఖమ్మం ఎంపీ రామసహాయం









**సత్తుపల్లి/మే2(జర్నలిస్ట్ వార్త):**
సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగామాయి దయానంద్ ,ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలో పలు సిసి రోడ్లకు, అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో ఎంపీ నిధులతో 9 లక్షల రూపాయలతో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఖమ్మం జిల్లా ఎంపీ రఘురాం రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రగామాయి దయానంద్ .అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సత్తుపల్లి మున్సిపాలిటీ పదో వార్డ్ నందు జెవి ఆర్ కాలేజీలో ఎంపీ నిధులతో 37 లక్షల రూపాయలతో పబ్లిక్ టాయిలెట్స్ (లేడీస్ అండ్ జెంట్స్ )నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ జలగం వెంగళరావు గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. అనంతరం జే వి ఆర్ డిగ్రీ కాలేజీలో రూస నిధులు కింద కళాశాలకు 95 లక్షల రూపాయలు శాంక్షన్ కావడం జరిగింది. వీటిని ఎడిషనల్ క్లాస్ రూమ్స్ నిర్మాణానికి వినియోగిస్తామని ప్రిన్సిపల్ గారి తెలిపారు. ఈ బడ్జెట్ రావడంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి కృషి వల్ల ఈ నిధులు రావడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే, ఎంపీ సత్తుపల్లి పట్టణం సిద్ధారం రోడ్ లో ఉన్న ఎంఆర్ గార్డెన్స్ లో సత్తుపల్లి టౌన్, సత్తుపల్లి మండలంలోని కళ్యాణ లక్ష్మి చెక్కులు 79 షాదీ ముబారక్ చెక్కులు 13 మొత్తం 92 చెక్కులు గాను 9210672/- రూపాయలు గల చెక్కులు మరియు వేంసూరు మండలంలోని కళ్యాణ లక్ష్మి చెక్కులు 40 మరియు షాదీ ముబారక్ 2 చెక్కులు గాను 4204872/- రూ విలువగల చెక్కులను మరియు ఐదు మండలాల సీఎంఆర్ఎఫ్ చెక్కులు సుమారు 3845000/- రూపాయలు లబ్ధిదారులకు అందించిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ మరియు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రాంరెడ్డి .ఈ కార్యక్రమంలో వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు అర్హత గల ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అందుతాయి అని తెలిపారు. మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది. సర్వేలు పూర్తికాగానే త్వరలో ఇందిరమ్మ ఇల్లు, రెండు లక్షల రుణమాఫీ, సన్న రకం దాన్యం కు కింటాకు 500 రూపాయల బోనస్ తో రైతు సోదరులకు అందుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అన్నారు. ఆరోగ్యశ్రీ తో పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అత్యవసరమైన వైద్యం అందుతుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. 200 యూనిట్లు ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణ పథకంతో మహిళలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, జిల్లా డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి కల్లూరు ఏఎంసి వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సత్తుపల్లి మాజీ వైస్ చైర్మన్ తోట సుజల రాణి, సత్తుపల్లి మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వనాథ్ సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు సత్తుపల్లి నియోజకవర్గం 5 మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

**- ఇచ్చిన మాట ప్రకారం టాపర్లకు దావత్ ఏర్పాటు - వారితో భోజనం చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**








**వరంగల్/మే 2(జర్నలిస్ట్ వార్త):** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన 45 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్లో ప్రతిభ కనబరిచిన 20 మంది విద్యార్థులకు జిల్లా కలెక్టరేట్ లో బుధవారం విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులను వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులలో పరీక్షల పట్ల భయం పారద్రోలి, ప్రోత్సహించుటకు ప్రత్యేకంగా రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమం ద్వారా జిల్లావ్యాప్తంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కార్యక్రమాలు నిర్వహించారు. పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దావత్ ఇస్తానని ఇచ్చిన మాట ప్రకారమే శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన విజయోత్సవ అభినందన సభలో కలెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలసి కేక్ కట్ చేసిన అనంతరం విద్యార్థులను జ్ఞాపికలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఇంటర్మీడియట్ టాపర్లు, వారి తల్లిదండ్రులు అసాధారణమైన ప్రతిభ కనబడుచుటకు కష్టపడి సాధించిన లక్ష్యం, అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర నైపు ణ్యం, వ్యక్తిత్వ వికాసంతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రభుత్వం తరఫున అందించవలసిన సాయం తప్పకుండా అందిస్తామని, పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు ప్రోత్సహిస్తూ వాళ్ళను ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. పిల్లలు భవిష్యత్తులో తీసుకోవలసిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొనుటకు జిల్లాలో రిటైర్డ్ హెడ్మాస్టర్లు, అపార అనుభవం కలిగిన వారితో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించినందున 10వ తరగతి ఉత్తీర్ణతలో గతంలో కంటే మెరుగైన ఫలితాలు తీసుకురాగలిగామని వారు భావించారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని, జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయాలని అన్నారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు తయారు కావలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్వో విజయలక్ష్మి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి డిఇఓ జ్ఞానేశ్వర్, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి వివిధ సంక్షేమ శాఖల అధికారులు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విదేశాల సుందరీమణుల వరంగల్ సందర్శనకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి

**ఈ నెల 14న చారిత్రక వేయిస్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ ను సందర్శించనున్న సుందరీమణులు**

**వరంగల్, హనుమకొండ, జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య**



**వరంగల్/మే 2(జర్నలిస్ట్ వార్త):** ప్రపంచ విదేశాలకు చెందిన సుందరీమణులు ఈనెల 14వ, తేదీన వరంగల్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హైదరాబాద్ లో నిర్వహించే మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన వరంగల్ సందర్శించనున్నారు. ఈ సందర్భంగా భద్రత ఏర్పాట్లపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఇతర అధికారులతో సమావేశమైనారు. ఈ సందర్భంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షోబోట్ ప్రతినిధులు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు సందర్శించే ప్రదేశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వరంగల్, హనుమకొండ, జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుండి హనుమకొండ హరిత కాకతీయ హోటల్ కి చేరుకుంటారు. అక్కడ వారికి స్వాగతం, బతుకమ్మ ఆట పాట కార్యక్రమం ఉంటుందన్నారు. వారి రాక సందర్భంగా పోలీస్ భద్రత పటిష్టంగా ఉండాలని అన్నారు. హరిత కాకతీయ నుండి వేయి స్థంబాల దేవాలయానికి చేరుకుని దైవ దర్శనం చేసుకుంటారని, ఆలయం వద్ద బ్యారికేడ్ల ఏర్పాటు చేయాలని, ఆలయ విశిష్టతను తెలియజేసేందుకు గైడ్ అందుబాటులో ఉండాలన్నారు. అక్కడ ఫోటో షూట్, వాహనాల పార్కింగ్, పారిశుధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధి, పోలీస్, పర్యాటక, ఇతర అధికారులతో చర్చించారు. చారిత్రక వేయి స్థంభాల దేవాలయం సందర్శన అనంతరం ఫోర్ట్ వరంగల్ ను సందర్శిస్తారని పేర్కొన్నారు. అనంతరం హరిత కాకతీయకు చేరుకుని డిన్నర్ తరువాత హైదరాబాద్ కు బయలుదేరుతారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఈస్ట్ జోన్ డీసీపి అంకిత్ కుమార్, ఏఎస్పీ మనన్ భట్, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, పర్యాటకశాఖ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నర్సంపేటలోస్టేడియంలో వేసవి కబడ్డీ

## - రెజ్లింగ్ క్రీడ శిక్షణ శిబిరాలను ప్రారంభించిన డి వై ఎస్ ఓ సత్యవాణి

**నర్సంపేట/మే2(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, క్రీడా ప్రాధికార సంస్థ అనుమతితో మినీ స్టేడియం నర్సంపేటలో వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన వేసవి కబడ్డీ ,రెజ్లింగ్ క్రీడా శిక్షణ శిబిరాలను శుక్రవారం జిల్లా యువజన, క్రీడల అధికారిని వరంగల్ జిల్లా టీవీఎల్ సత్యవాణి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డి వై ఎస్ ఓ సత్యవాణి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో శిక్షణ శిబిరంలో పాల్గొని, ఉత్తమ నైపుణ్యాలను అలవర్చుకోవాలని ,వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు క్రీడా సర్టిఫికెట్లు అందజేస్తామని, భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా పేరు ప్రఖ్యాతలు పొందాలని అలాగే నర్సంపేట మినీ స్టేడియంకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో



కబడ్డీ రెజ్లింగ్ క్రీడ మ్యాట్లు ఇవ్వడానికి ప్రభుత్వ నుండి అనుమతులు వచ్చాయని త్వరలోనే మిని స్టేడియంకు కబడ్డీ రెస్లింగ్ క్రీడ మ్యాట్లు అందిస్తామని తెలిపారు. సభా ఆధ్యక్షులు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ క్రీడాకారులు మంచి నైపుణ్యాలు అలవర్చుకొని జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొని వరంగల్ జిల్లాకు నర్సంపేట ప్రాంతానికి పేరు తీసుకురావాలని ప్రభుత్వం కల్పించే క్రీడా కోటలో 2% రిజర్వేషన్ పొంది భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని, అలాగే నర్సంపేట స్టేడియంకు కబడ్డీ రీజనింగ్ క్రీడ మ్యాట్లు రావడానికి కృషిచేసిన జిల్లా యువజన, క్రీడల అధికారిని సత్యవాణి మేడం కి కృతజ్ఞతలు తెలుపుతూ వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్ జి ఫ్ ఐ సెక్రెటరీ సోనబోయిన సారంగపాణి , వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుండేటి రవీందర్ గౌడ్ వరంగల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఈసాల లక్ష్మయ్య , వరంగల్ జిల్లా రగ్బీ అసోసియేషన్ సెక్రటరీ ఉడుతల శ్రీకాంత్ ముదిరాజ్, స్టేడియం ఇన్చార్జ్ కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్ స్టేడియం ఇన్చార్జి రెజ్లింగ్ కోచ్ సిరపురపు మహేష్, అథ్లెటిక్స్ కోచ్ ఉరుసుల శేఖర్ విద్య ఉపాధ్యాయులు వరప్రసాద్ పుల్లూరి సుమన్ గౌడ్ మరియు 80మంది క్రీడాకారులు పాల్గొన్నారు.



# వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి/మే2(జర్నలిస్ట్ వార్త):మండలంలోని గట్టికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చెవ్వ కాశినాథం కుమార్తె నిశ్చితార్థ వేడుకలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో మాజీ రైతుబంధు మండల అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, వర్ధణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి,ఎనగందుల మురళి,ఎండీ నాయిమ్,మాజీ మండల మహిళా అధ్యక్షురాలు ఊగా మునిత తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతకు మారూ పేరుబీసీ సంక్షేమ అధికారిని టి.శైలజ

## - ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

**భూపాలపల్లి/మే2(జర్నలిస్ట్ వార్త):** నిబద్ధతకు మారూ పేరు బీసీ సంక్షేమ అధికారిని టి.శైలజ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా గెజిటెడ్ అధికారులు, నాన్ గెజిటెడ్ అధికారులు సంఘాల అధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై బి.సి సంక్షేమ శాఖ. అధికారి శైలజ దంపతులను శాలువాతో సత్కరించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజంమని, జిల్లా ఏర్పాటు నుండి అధికారిని శైలజ బి సి సంక్షేమ శాఖ తో పాటు పలు శాఖల లో అదనపు బాధ్యతలను సైతం విజయ వంతంగా నిర్వర్తించారని తెలిపారు. నిబద్ధతకు మారూ పేరుగా ప్రభుత్వం



పథకాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తూ చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి అని ప్రశంసించారు. జిల్లా లో అందరి మన్నలను పొందుతూ ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించిన అధికారిని శైలజ ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. రాష్ట్ర గెజిటెడ్ సంఘం, కేంద్ర కమిటీ అధ్యక్షులు ఏలూరి



శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా గెజిటెడ్ సంఘం అధ్యక్షులుగా శైలజ సేవలు అందించారని అన్నారు. ఉద్యోగిగా తన ప్రయాణంలో ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ టాపర్ అశ్విత ను సన్మానించిన కలెక్టర్



రాయపర్తి/మే2(జర్నలిస్ట్ వార్త):రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాయపర్తి గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో జి అశ్విత 1000 మార్కులకు గాను 981 మార్కులు సాధించి వరంగల్ జిల్లా లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అధిక మార్కులు సాధించింది. కళాశాల టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంగా శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జి అశ్వితను కలెక్టర్ సత్య శారద శాలువాతో సత్కరించి మెమొంటోను బహూకరించారు. గురుకులాలలో ప్రవేటు కళాశాలలకు దీటుగా విద్యాబోధన అందించి ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ సత్య శారద భోజనం చేశారు. కళాశాల టాపర్గా నిలిచిన జి అశ్విత కు కలెక్టర్ చేత సన్మానం పొందడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి,కళాశాల ప్రిన్సిపాల్ సరిత,వైస్ ప్రిన్సిపాల్ లీలా అధ్యాపకులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు

# అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం

## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి/ఏప్రిల్2(జర్నలిస్ట్ వార్త):**అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాంమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.

శుక్రవారం మహదేవ్ పూర్ మండల కేంద్రంలోని ఎర్ర చెరువు సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి పరిశీలించారు.

తడిసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కువ మొత్తంలో హమాలీలను ఏర్పాటు చేసి తడిసిన ధాన్యం మొలకెత్తక ముందే మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ, సహకార శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతుల పంటల వివరాలను నమోదు





నివేదిక అందించాలని పేర్కొన్నారు. తడిసిన ధాన్యం వివరాలు పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి అందించి నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, సహకార శాఖ అధికారి వాలియా నాయక్ తహసీల్దార్ ప్రహ్లాద రాథోడ్, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం




**తల్లాడ/మే2(జర్నలిస్ట్ వార్త):** భారతీయ జనతా పార్టీ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర క్యాబినెట్ తీసుకున్న జనగణన కులగనన నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా శుక్రవారం తల్లాడ మండల అధ్యక్షులు చల్లానాగులు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గాద కృష్ణారావు, తల్లాడ మండల బిజెపి నాయకులు తేజవత్ బాలాజీ నాయక్, రాయల్ రమేష్ గొల్లమందల నరేష్ సాయి చందు సంగీతం చల్లా నరేష్ చల్లా రాము వేణు అశోక్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగ వేగవంతం చేయాలి

## -రెవెన్యూ కలెక్టర్ అశోక్ కుమార్

**భూపాలపల్లి/మే2(జర్నలిస్ట్ వార్త):**ధాన్యం కొనుగోలు వేగ వేగవంతం చేయాలనిరెవెన్యూ కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మహదేవపూర్, మల్హర్ మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో కొనుగోలుకు సంబంధించి ముఖాముఖి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులను ట్యాబ్ ఎంట్రీలను తక్షణమే పూర్తి చేయాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలు



వస్తున్నాయని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువ లేకుండా తక్షణమే కేటాయించిన బిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు గురిచేద్దని ఆయన సూచించారు. అకాల వర్షాలు వస్తున్నందున కొలుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు



సిద్ధంగా ఉంచాలని ఆయన తెలిపారు. కొనుగోలు జరిగిన తదుపరి రైతులకు బాధ్యత లేదని కొనుగోలు కేంద్రాలు ఇన్ చార్జ్‌లు పూర్తి బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# 63 మంది పోలీసు సిబ్బంది బదిలీ

**భూపాలపల్లి/మే2(జర్నలిస్ట్ వార్త):**



భూపాలపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంనుండిసాధారణ బదిలీల్లో భాగంగా 63 మంది పోలీసు సిబ్బందినీ బదిలీ చేస్తూ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఒక పోలీసు స్టేషన్‌లో ఐదు సంవత్సరాలు పనిచేసిన సిబ్బందికి స్థానచలనం కల్పించారు. పోలీసు స్టేషన్‌లలో ఖాళీలను సిబ్బందికి తెలుపుతూ, సీనియారిటీ ప్రకారం పోలీసు స్టేషన్‌లను కేటాయించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన బదిలీల్లో మొత్తం 63 మంది ట్రాన్స్ఫర్ కాగా 52 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, ఏడుగురు మహిళా కానిస్టేబుళ్ళు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, ఇద్దరు (అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు) ఏ ఎస్లు లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, జిల్లా పోలీసు కార్యాలయ ఏవో వసీం ఫర్హాన, సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, డీపీవో సూపరింటెండెంట్ వంశీ, ఎస్ఐ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శివరాం రెడ్డి, సీసీ ఫసియోద్దీన్ పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంటలపై అవగాహన

పర్వతగిరి/మే2(జర్నలిస్ట్ వార్త):
వరంగల్ జిల్లా నెక్కొండ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి తరుణ్, రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో పర్వతగిరి మండలం ఎనుగల్ గ్రామంలోని అక్కల సంపత్ పొలంలో శుక్రవారం పామాయిల్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైన్ ఇరిగేషన్ ఇంజనీర్ వేణుగోపాల్ రెడ్డి, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ రిషి వినోద్ హాజరై నారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ అధికారి తరుణ్ మాట్లాడుతూ రైతులు ఆయిల్ పామ్ తోటల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మండలంలో వీటి విస్తీర్ణం పెంచడానికి రైతులు ముందుకు రావాలని కోరారు. టన్నుకు 21 వేల ధర పలుకుతుందన్నారు. పామాయిల్ సాగు యొక్క లాభాలు, యాజమాన్య పద్ధతులు వేసవిలో పామాయిల్‌కు అందించాల్సిన నీటి యాజమాన్యం గురించి రైతులకు వివరించారు.



ముఖ్యంగా, వేసవి సమీపిస్తున్నందున ఎండ వేడిమి/వేసవి గాడ్పులకు తట్టుకోవడానికి, మొక్క ఎదుగుదలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు, లేత మొక్కల (1–2 సంవత్సరాల వయస్సు కలిగిన) పాదు చుట్టూ ఆకు చివరి అంచుకు మూడు వరసలలో జనుము నాటాలని సూచించారు. తదుపరి తొలకరి జల్లులు వచ్చేంతవరకు జూన్ 20వ తేదీ వరకు జనుము ఎదుగుదలను కొనసాగించి ఆ తర్వాత జనుమును చిన్న చిన్న



ముక్కలుగా చేసి పాదుల్లో మల్చింగ్ లాగా వేయండి. ఉదయం, సాయంత్రం వేళల్లో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటిని అందించడం, ఎరువుల యాజమాన్యం (ఫెర్టిగేషన్) గురించి వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం రైతులకు పామాయిల్ సాగుపై సరైన అవగాహన కల్పించి, అధిక దిగుబడి సాధించడానికి తోడ్పడుతుందని అధికారులు తెలిపారు.

# మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో నూతన విద్యుత్ స్తంభాలు



**నర్సంపేట/మే2(జర్నలిస్ట్ వార్త):**మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో నూతన విద్యుత్ స్తంభాలు శుక్రవారం ఏర్పాటు చేశారు. నిన్న రాత్రి వచ్చిన బీభత్సమైన గాలి దుమారం భారీ వర్షం కారణంగా నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్ లో చెట్టు మండల విరిగి విద్యుత్ లైన్ల పై పడటంతో మూడు విద్యుత్ పోర్లు విరిగి కరెంటుకు అంతరాయం కలుగగా మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారి వెంట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ విద్యుత్ ఏ ఈ భాస్కర్ లైన్మెన్ రాజు లా పర్యవేక్షణలో విద్యుత్ కాంట్రాక్టర్ వల్లాల రాజేందర్ నూతన విద్యుత్ పోలను ఏర్పాటు చేసి మరమ్మత్తులు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దండెం రతన్ కుమార్, వేముల సారంగం గౌడ్ ఉత్తంకుమార్, జిజుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# రైజర్స్ కథ ముగిసినట్టే

## ఏడో ఓటమితో ప్లేఆఫ్స్ సంక్లిష్టం -38 రన్స్ తేడాతో గుజరాత్ విజయం
## గిల్, బట్లర్ హాఫ్‌సెంచరీలు -పోరాడిన అభిషేక్





అహ్మదాబాద్: ప్లేఆఫ్స్ బెర్త్‌పై ఆశలను పెట్టుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గట్టి ఝలక్ తగిలింది. మిగిలిన ఐదు మ్యాచ్‌లను కచ్చితంగా గెలవాల్సిన వేళ.. శుక్రవారం గుజరాత్ టైటాన్స్ చేతిలో 38 పరుగుల తేడాతో చిత్తయ్యింది. దీంతో ఏడు ఓటుముల కారణంగా ఆరు పాయింట్లతో ఉన్న కమిన్స్ సేన సాంకేతికంగా రేసులో ఉన్నా.. నాకౌట్ చేరడం దాదాపు అసాధ్యమే. అటు సొంతగడ్డపై ఆల్‌రౌండ్‌షో కనబర్చిన గిల్ బృందం 14 పాయింట్లతో రెండో స్థానానికి ఎగబాకింది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 224 పరుగులు చేసింది. గిల్ (38 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 76), బట్లర్ (37 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 64), సుదర్శన్ (23 బంతుల్లో 9 ఫోర్లతో 48) రాణించారు. ఉనాద్కట్‌కు మూడు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 186 పరుగులు చేసి ఓడింది. అభిషేక్ (41 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 74), క్లాసెన్ (23) మాత్రమే ఆకట్టుకున్నారు. ప్రసిద్ధ్, సిరాజ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ప్రసిద్ధ్ నిలిచాడు.

%అభిషేక్ ఒక్కడే..: భారీ ఛేదనలో రైజర్స్ స్థాయికి తగ్గట్టుగా ఆడలేకపోయింది. ఓపెనర్ అభిషేక్ మినహా మరే బ్యాటర్ ఆకట్టుకోలేదు. పేసర్ ప్రసిద్ధ్ షార్ట్ పిచ్ బంతులతో ఇబ్బందిపెట్టగా, స్పిన్నర్ రషీద్ మాత్రం ధారాళంగా పరుగులిచ్చుకున్నాడు. అభిషేక్ మెరుపులకు తొలి నాలుగు ఓవర్లలో జట్టు 45 పరుగులతో మెరుగ్గానే కనిపించింది. కానీ ఆ తర్వాత టైటాన్స్ బౌలర్లు కట్టడి చేయడంతో పవర్‌ప్లేలో 57 పరుగులకే పరిమితమైంది. అటు మరో ఓపెనర్ హెడ్ (20) ఐదో ఓవర్‌లో రషీద్ అద్భుత క్యాచ్‌తో వెనుదిరిగాడు. కాసేపటికే ఇషాన్ (13)ను పేసర్ కొట్జీ అవుట్ చేయగా మధ్య ఓవర్లలో రైజర్స్ మరింతగా ఇబ్బందిపడింది. అభిషేక్‌కు జతగా క్లాసెన్ క్రీజులో ఉన్నా పరుగులు రావడం కష్టమైంది. అభిషేక్ 28 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేశాడు. అటు చేయాల్సిన రన్‌రేట్ పెరుగుతుండడంతో భారీ షాట్‌కు వెళ్లిన అభిషేక్.. సిరాజ్ సూపర్ క్యాచ్‌తో వెనుదిరిగాడు. ఆ వెంటనే క్లాసెన్‌ను ప్రసిద్ధ్ అవుట్ చేయడంతో రైజర్స్ ఆశలు వదులుకుంది. దీనికి తోడు 17వ ఓవర్‌లో అనికేత్ (3), కమిందు (0)లను సిరాజ్ వరుస బంతుల్లో వెనక్కిపంపాడు. ఆఖర్లో నితీశ్ (21 నాటౌట్), కమిన్స్ (19 నాటౌట్) మెరుపులు ఓటమి అంతరాన్ని తగ్గించాయి.

చెలరేగిన టాపార్డర్: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌కు ఎప్పటిలాగే టాపార్డర్ నుంచి సహకారం లభించింది. ఓపెనర్ గిల్ సిక్సర్‌తో తొలి ఓవర్‌లోనే 11 పరుగులు సాధించిన టైటాన్స్.. మూడో ఓవర్‌లో సుదర్శన్ ఐదు ఫోర్లతో 20 పరుగులు అందుకుంది. అనంతరం గిల్ 4,4,6తో కమిన్స్ 17 రన్స్ సమర్పించుకున్నాడు. హర్షల్ ఓవర్‌లోనూ సుదర్శన్ నాలుగు ఫోర్లతో 18 రన్స్ రాబట్టాడు. దీంతో గుజరాత్ జట్టు పవర్‌ప్లేలో 82 పరుగులతో తమ అత్యధిక స్కోరును పూర్తి చేసింది. అనంతరం జోరు మీదున్న సుదర్శన్‌ను స్పిన్నర్ జీషన్ అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 87 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అటు గిల్ మాత్రం షమి ఓవర్‌లో 4,4తో 25 బంతుల్లోనే హ్యాట్రిక్ హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. అయితే 13వ ఓవర్‌లో తను రనౌట్ కావడంతో రెండో వికెట్‌కు 62 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. 17వ ఓవర్‌లో 6,4తో బట్లర్ 31 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. తర్వాతి ఓవర్‌లోనే స్కోరు 200 దాటినా, ఆఖరి రెండు ఓవర్లలో టైటాన్స్ తడబడి బట్లర్, సుందర్, తెవాటియా (6), రషీద్ (0)ల వికెట్లను కోల్పోయింది. అయినా ఈ 12 బంతుల్లో 21 పరుగులతో ఫర్వాలేదనిపించింది.





## మళ్ళీ క్రికెట్ లో అడుగుపెట్టనున్న కపిల్ దేవ్!!

భారత క్రికెట్‌కు మరోసారి గర్వకారణమైన ఘట్టం ఎదురైంది. ఈసారి కొత్త రూపంలో 1983 ప్రపంచకప్ విజేత కెప్టెన్ కపిల్ దేవ్ తిరిగి క్రికెట్ ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. ఆయన రాబోయే %ు%20 ముంబై లీగ్ 2025 సీజన్ కోసం సోబో ముంబై ఫాల్కన్స్ జట్టుకు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. టోర్నమెంట్ ప్రారంభానికి కొన్ని వారాల ముందే ఈ ప్రకటన అధికారికంగా వెలువడింది. ప్రపంచ క్రికెట్‌లో గొప్ప ఆల్‌రౌండర్లలో ఒకరిగా పేరు పొందిన కపిల్ దేవ్, ఇప్పుడు తన అనుభవాన్ని, ప్రభావాన్ని ముంబై క్రికెట్‌కు అందించబోతున్నారు. ఈ సందర్భంగా కపిల్ దేవ్ మాట్లాడుతూ, “సోబో ముంబై ఫాల్కన్స్ తమ తొలి ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు వారితో కలిసి ఉండటం నాకు గౌరవంగా ఉంది” అంటూ భావోద్వేగంగా స్పందించారు. సోబో ముంబై ఫాల్కన్స్ యజమాని అమీత్ హెచ్ గధోక్ కూడా ఈ విషయంపై స్పందిస్తూ, కపిల్ దేవ్ జట్టులో చేరటం వల్ల వారి జట్టుకు గొప్ప ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. “అతని అద్భుతమైన వారసత్వం, అపారమైన అనుభవం జట్టుకు మార్గనిర్దేశక శక్తిగా మారుతాయి” అని పేర్కొన్నారు. 20 ముంబై లీగ్ మూడవ ఎడిషన్ ఈ నెల మే 26 నుంచి ప్రారంభమై జూన్ 8 వరకు ముంబైలోని ప్రఖ్యాత వాంఖడే స్టేడియంలో జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు మొత్తం 20 మ్యాచ్‌లలో తలపడనున్నాయి. ఇప్పటికే రోహిత్ శర్మను ఈ లీగ్‌కు బ్రాండ్ ఫేస్‌గా ఎంపిక చేయగా, సూర్యకుమార్ యాదవ్, అజింక్య రహానే, శార్దూల్ ఠాకూర్, శివం దుబే, పృథ్వీ షా వంటి భారత క్రికెట్ స్టార్ ప్లేయర్లు లీగ్‌ను మరింత రంజకంగా మార్చనున్నారు. ఈ టోర్నమెంట్ మొత్తం జియో హాట్‌స్టార్, స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా ప్రసారమవుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులందరికీ ఇది ఒక క్రికెట్ పండుగగా మారనుంది. కపిల్ దేవ్ లాంటి దిగ్గజం మళ్లీ క్రికెట్‌కు దగ్గరయ్యారు అనడం సంతోషకరం. ఇది యువ క్రికెటర్లకు ప్రేరణగా నిలిచే అవకాశముంది.



## సాయి సుదర్శన్‌ను జట్టులోకి తీసుకోవాలి

### భారత మాజీ క్రికెటర్, మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి

గుజరాత్ టైటన్స్ స్టార్ సాయి సుదర్శన్ ఐపీఎల్ 2025లో బ్యాట్‌తో అద్భుత ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంటున్న నేపథ్యంలో, భారత మాజీ క్రికెటర్ మరియు మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి ఆయనను ఇంగ్లాండ్ పర్యటనకు భారత జట్టులో ఎంపిక చేయాలని సూచించారు. సాయి సుదర్శన్ మొదటినుండి ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటూ వస్తున్నాడు. ఇండియా 'ఎ' తరఫున పలు టూర్‌లలో ప్రదర్శన చూపించిన ఈ ఎడమచేతి బ్యాట్స్‌మన్, 2024-25 బార్డర్-గావాస్కర్ సిరీస్ తొలి టెస్ట్‌కి శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఎంపిక అవుతాడని ఊహించబడినప్పటికీ, ఆ సమయానికి సెలక్టర్లు దేవ్‌దత్ పదిక్కల్‌ను ఎంపిక చేశారు. ప్రస్తుతం 23 ఏళ్ల సాయి, గుజరాత్ టైటన్స్ తరఫున ఐపీఎల్ 2025లో 9 మ్యాచ్‌లలో 456 పరుగులు చేశాడు. అంతేకాకుండా, ఇంగ్లాండ్‌లో సరీ తరఫున కౌంటీ క్రికెట్‌లో కూడా అనుభవం సంపాదించాడు. సరీ తరఫున 5 మ్యాచ్‌ల్లో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో మొత్తం 281 పరుగులు చేశాడు. ఈ అనుభవం ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు అతన్ని మంచి అభ్యర్థిగా నిలబెడుతోంది. రవి శాస్త్రి ఐసీసీ రివ్యూలో మాట్లాడుతూ, “ఈ యువకుడిని నేను అన్ని ఫార్మాట్లలో చూడగలగాలని ఆశిస్తున్నాను. అతడి టెక్నిక్, ఎడమచేతి ఆటగాడిగా ఇంగ్లాండ్‌లో అతడి అనుభవం ఇవన్నీ చూస్తుంటే అతను నా జాబితాలో అగ్రస్థానంలో ఉంటాడు,” అన్నారు. 2025-27 వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ సైకిల్‌లో భాగంగా జూన్ నుంచి ఆగస్ట్ వరకు జరగనున్న ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. రవి శాస్త్రి, భారత జట్టులో ఎడమచేతి పేసర్ అవసరం ఉందని కూడా అభిప్రాయపడ్డారు. కెంట్ తరఫున కౌంటీ క్రికెట్ ఆడిన అర్షదీప్ సింగ్‌ను ఈ నేపథ్యంలో మంచి ఎంపికగా పరిగణించారు. “నాకు ఒక ఎడమచేతి పేసర్ అవసరమవుతుంది. ఎవరైనా సరే, మంచి ఫార్మ్‌లో ఉన్న ఎడమచేతి బౌలర్‌ను జట్టులోకి తీసుకురావాలి. అర్షదీప్‌ను 'వైట్ బాల్ స్పెషలిస్ట్' అనే నిర్ణయం నాకిష్టం లేదు,” అని శాస్త్రి వ్యాఖ్యానించారు. ఖలీల్ అహ్మద్ కూడా బాగా బౌలింగ్ చేస్తున్నాడని చెప్పారు. ఇంగ్లాండ్‌లో భారత్ చివరిసారి టెస్ట్ సిరీస్‌ను 2007లో ద్రావిడ్ నేతృత్వంలో గెలిచింది. ఇటీవల జరిగిన ఇంగ్లాండ్ పర్యటన 2-2తో ముగిసింది.

## గర్ల్ ఫ్రెండ్‌ను పరిచయం చేసిన ధావన్



భారత మాజీ విధ్వంసక ఓపెనర్ శిఖర్ ధావన్ తన ప్రేయసిని లోకానికి పరిచయం చేశాడు. ఐర్లాండ్ కు చెందిన సోఫీ షైన్ తన గర్ల్ ఫ్రెండ్ అని తాజాగా ఒక పోస్టులో ఆమెతో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేశాడు. దాని కింద మైలవ్ అని రాశాడు. దీంతో వీరిద్దరి మధ్య ఉన్న ఊహాగానాలకు చెక్ పడింది. గత చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా సోఫీతో కలిసి ధావన్ చమక్కుమన్నాడు. దీంతో ఆమె ఒక్క సారిగా టాక్ ఆఫ్ ద టౌన్ అయింది. ఆమె ఎవరా..? అని చాలామంది సెర్చ్ చేశారు. ఐర్లాండ్ కు చెందిన వ్యక్తి అని అప్పట్లోనే చాలామంది కనిపెట్టేశారు. అయితే దీనిపై ఇప్పటివరకు ధావన్ ఎలాంటి సమాధానం చెప్పలేదు. ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో కూడా ఇదే విషయంపై ఒక ప్రశ్న ఎదురుకాగా, తెలివిగా ఆన్సర్ చెప్పిన ధావన్ సోఫీ గురించి వెల్లడించలేదు. తన రూంలో ఉన్న అత్యంత అందమైన వ్యక్తి తన గర్ల్ ఫ్రెండేనని చెప్పాడు. అయితే ఆమె పేరును వెల్లడించలేదు. అయితే తాజాగా తన గర్ల్ ఫ్రెండ్ గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ప్రపంచానికి చాటేలా చేశాడు. గత చాంపియన్స్ ట్రోఫీకి ఐసీసీ తరపున అంబాసిడర్ గా నియామకమైన ధావన్.. దుబాయ్ లో ఉన్న భారత జట్టును కలుసుకునేందుకు వచ్చాడు. అప్పట్లో సోఫీ తళుక్కుమనగా, మిస్టరీ వుమెన్ అని ఆమె గురించి చాలా చర్చ జరిగింది. అప్పటి నుంచి దీనిపై ధావన్ సైలెంట్ గానే ఉన్నాడు. అయితే తాజాగా సోషల్ మీడియాలో పోస్టుతో దీనిపై ధావన్ క్లారిటీ ఇచ్చాడు. దీనిపై అటు సోఫీతోపాటు ఇటు క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ కూడా లైకిచ్చాడు. ఇక సోఫీ షైన్ కు ఇన్‌స్టాగ్రామ్‌లో 134%ఖ% ఫాలోవర్లు ఉండగా, లింక్డ్‌ఇన్ ప్రొఫైల్ ప్రకారం ఆమె 2018 నుండి నార్తర్న్ ట్రస్ట్ కార్పొరేషన్‌లో పని చేస్తోంది. ప్రస్తుతం ప్రొడక్ట్ కన్సల్టేషన్‌లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తోంది. ఆమె ఐర్లాండ్‌లోని లిమెరిక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి మార్కెటింగ్ అండ్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీని పూర్తి చేసింది.



## షూటర్ ముఖేష్‌కు స్వర్ణం

జాతీయ షూటింగ్ చాంపియన్‌షిపలో గుంటూరు యువ షూటర్ నేలవల్లి ముఖేష్ పసిడి పతకం కొల్లగొట్టాడు. శుక్రవారం భోపాల్‌లో జరిగిన ఈ పోటీల్లోని 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలో ముఖేష్ 600కు గానూ 586 పాయింట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. సమీర్ (హరియాణా) రజతం, సాహిల్ చౌధురి (మధ్యప్రదేశ్) కాంస్య పతకాలు దక్కించుకున్నారు.




## పద్మనాభస్వామి ఆలయం చుట్టూ జటాధర

టాలీవుడ్ స్టార్ హీరో సుధీర్ బాబు నటిస్తున్న పాథలాజికల్, నేచురల్ థ్రిల్లర్ మూవీ 'జటాధర'. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రైన్ అంజలి, శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియో సమర్పణలో కె.ఆర్.బన్సాల్, ప్రేరణ అరోరా సంయుక్తంగా మూవీని నిర్మిస్తున్నారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం కథాంశంతో మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో.. బాలీవుడ్ బ్యూటీ- సోనాక్షి సిన్హా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ మూవీలో పవర్ ఫుల్ రోల్‌లో ఆమె కనిపించబోతున్నట్లు ఆమె లుక్ చూస్తే తెలుస్తోంది. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది.. ఇక ఈ సినిమాలో విలన్ గా రోహిత్ పాఠక్ నటిస్తున్నాడు. 'ఖాకీ', 'సీటీ-మార్','సీతా రామం', 'వీర సింహారెడ్డి', 'వాల్తేరు వీరయ్య' వంటి హిట్ సినిమాల్లో తన విలనిజంతో ఆకట్టుకుని తెలుగులో బాగా పాపులర్ అయ్యాడు. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమాలో కూడా ఓ విలన్ గా నటిస్తున్నాడు. అయితే తాజా సమాచారం ప్రకారం 'జటాధర' లో రోహిత్ కి భార్య పాత్రలో మహేష్ బాబు మరదలు శిల్పా శిరోద్కర్ కనిపించనుందట. ఈమె రోల్ కూడా చాలా పవర్ఫుల్‌గా ఉంటుందని సమాచారం. త్వరలోనే ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా వదిలే అవకాశం ఉంది.

## బాకాసుర రెస్టారెంట్ పోస్టర్ విడుదల




కొన్ని రోజులుగా కమెడియన్ ప్రవీణ్ రెస్టారంట్‌ను ప్రారంభించనున్నారనే వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. అయితే ఇదంతా ఓ సినిమా కోసమేనని క్లారిటీ వచ్చేసింది. ఆయన ఏ బిజినెస్ ప్రారంభించడం లేదు. అది సినిమా పేరు మాత్రమే. ఈ విషయాన్ని తెలుపుతూ 'బకాసుర రెస్టారెంట్' ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. కమెడియన్ ప్రవీణ్, వైవా హర్ష ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్'. శుక్రవారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్, ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రం ఎస్‌జే మూవీస్ పతాకంపై రానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు మాట్లాడుతూ.. హంగర్ కామెడీ ఎంటర్-టైనర్‌గా ఈ చిత్రం రానుందన్నారు. ప్రవీణ్ కెరీర్‌లోనే గుర్తుండిపోయే చిత్రమవుతుందన్నారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుందన్నారు.

# శ్రీనిధి మొత్తానికి కొట్టేసింది..!



హీరోయిన్ గా ఛాన్స్ రావడం ఒక ఎత్తైతే కెరీర్ ని సక్సెస్ పాత్ లో నడిపించడం అనేది చాలా ఇంపార్టెంట్. ఈ క్రమంలో కొందరు భామలు ఎంత ఊపు మీద వచ్చారో అదే ఊపులో బయటకు వెళ్తారు. ఐతే కెరీర్ ని కన్ సిస్టెంట్ సక్సెస్ లను మెయిన్ టైన్ చేయాలంటే చాలా ఫోకస్ గా ఉండాలి. ఒకటి రెండు సినిమాలు చేసి ఆ తర్వాత ఇష్టం వచ్చినట్టుగా చేస్తే జనాలు కూడా పట్టించుకోవడం మానేస్తారు. ఫ్లాప్ పడిన తర్వాత ఎప్పుడెప్పుడు సక్సెస్ వస్తుందా అనే హోప్ తో పనిచేస్తుంటారు. పాన్ ఇండియా హిట్ కొట్టినా సరే ఒక ఫ్లాప్ పడితే మాత్రం రిస్క్ లో పడినట్టే. తిరిగి హిట్ కొట్టేదాకా కాస్త కంగారు ఉంటుంది.

ఐతే అలాంటి ఒక సందర్భం నుంచి హిట్ తో ట్రాక్ లోకి వచ్చింది శ్రీనిధి శెట్టి. కె.జి.ఎఫ్ లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలో హీరోయిన్ గా నటించిన ఈ అమ్మడు ఆ సినిమాల్లో క్యూట్ లుక్స్ తో ఆకట్టుకుంది. కె.జి.ఎఫ్ 1, 2 హిట్ తర్వాత వెంటనే ఐదారు ఛాన్స్ లు పట్టేస్తుందని అనుకున్నారు. కానీ అది కుదరలేదు. బహుశా అమ్మడే కావాలని తనకు నచ్చిన కథ కోసం వెయిట్ చేసి ఉండొచ్చు. ఐతే కె.జి.ఎఫ్ తర్వాత ఏరి కోరి చియాన్ విక్రమ్ తో కోబ్రా సినిమా చేసింది శ్రీనిధి శెట్టి. ఆ సినిమా ఫలితం అమ్మడికి షాక్ ఇచ్చింది. సూపర్ హిట్ కథలను వదిలి విక్రం సినిమా అయితే వర్క్ అవుట్ అవుతుంది అనుకున్న అమ్మడికి మైండ్ బ్లాక్ అయ్యింది. అందుకే మళ్లీ డైలమాలో పడింది. ఐతే తెలుగు నుంచి ఇదివరకు వచ్చిన ఛాన్స్ లు కాదన్న ఈ బ్యూటీ సిద్ధు జొన్నలగడ్డతో తెలుసు కదా సినిమాకు ఓకే చెప్పింది. ఆ సినిమా టైంలోనే నాని హిట్ 3 కి సెలెక్ట్ అయ్యింది. విచిత్రం ఏంటంటే తెలుసు కదా ఇంకా రిలీజ్ కాలేదు కానీ హిట్ 3 రిలీజై సక్సెస్ టాక్ సొంతం చేసుకుంది.నాని ఈమధ్య ఏ సినిమా చేసినా కూడా అదిరిపోతుంది. శైలేష్ కొలను డైరెక్షన్ లో హిట్ 3 అంటూ మరో విధ్వంసం సృష్టించాడు నాని. ఈ సినిమాలో హీరోయిన్ గా నటించిన శ్రీనిధి శెట్టికి లక్ కలిసి వచ్చింది. మొత్తానికి కోబ్రా తో షాక్ తిన్న శ్రీనిధి హిట్ 3 తో హిట్ ట్రాక్ ఎక్కింది. నెక్ట్స్ సిద్ధు తో తెలుసు కదా సినిమా లైన్ లో ఉంది. తప్పకుండా ఈ కాంబో సంథింగ్ స్పెషల్ గా ఉంటుందని చెప్పొచ్చు.

# రెండు ఓటిటిల్లోకి ఓదెల-2 మూవీ

ఇటీవల విడుదలైన 'ఓదెల 2' మూవీ ఓటిటిలోకి వచ్చేసింది. తమన్నాతో పాటు హెబ్బాపటేల్, వశిష్ట ఎన్ సింహా, మురళీ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ మూవీకి డైరెక్టర్ సంపత్ నంది కథను అందించాడు. ఈ మూవీకి అశోక్ తేజ దర్శకత్వం వహించాడు. ప్రేతాత్మకు, నాగసాధువుకు మధ్య పోరాటం నేపథ్యంలో సంపత్ నంది ఈ కథను రాసుకున్నారు. ఈ నెల 17న రిలీజైన ఈ మూవీ లో ప్రతి ఒక సీన్ డైలాగ్.. భయనకం గానే ఉన్నాయి. ప్రేక్షకులు కూడా బాగా ఎంజాయ్ చేశారు. ముఖ్యంగా తమన్నా ఎంట్రీ ఇచ్చిన తర్వాత కథలో కొంత వైవిధ్యం కనిపిస్తుంది. మునుపెన్నడూ చూడని విధంగా తమన్న తనలోని కొత్త కోణాని చూపించింది. మొదటి భాగంలో కొంత అడల్ట్ కనిపించినప్పటికి.. ఈ రెండో భాగం మాత్రం చాలా డీసెంట్‌గా తీశాడు. కానీ కొంత మంది రొటీన్




స్టోరీలైన్‌తో పాటు ప్రేతాత్మతో నాగసాధువు పోరాటాన్ని పవర్‌ఫుల్‌గా చూపించలేకపోయాడు డైరెక్టర్ అంటూ కామెంట్స్ వినిపించాయి. అయినప్పటికి నాగసాధువుగా తమన్నా యాక్టింగ్‌కు మాత్రం ప్రశంసలు దక్కాయి.ఇక తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ క్షి రిలీజ్ కు సిద్ధం అయింది. ఓదెల 2 మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్నది. ఈ నెల 16 నుంచి మూవీ స్ట్రీమింగ్ కానున్నట్లు- సమాచారం. దీని గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అయితే అమెజాన్ ప్రైమ్‌తో పాటు- ఆహా ఓటీటీలోనూ ఓదెల 2 మూవీ స్ట్రీమింగ్ కానుంది. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.



## నటనకు గుడ్‌బై చెప్పేస్తానేమో : అజిత్

కోలీవుడ్ స్టార్ హీరో, పద్మ భూషణ్ అజిత్ కుమార్ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. ఆయన నటించిన చాలా సినిమాలు తెలుగులో రిలీజై ప్రేక్షకులని ఎంతగానో అలరించాయి. ఇటీవల అజిత్ సినిమాల కన్నా కూడా మోటార్ రేసింగ్ పై ఎక్కువగా దృష్టి సారించాడు. మోటర్ రేసింగ్‌లో తల ఎన్నిసార్లు గాయపడ్డా కూడా దానిని వీడడం లేదు. అయితే తాజాగా ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు అభిమానుల్లో ఆందోళన కలిగిస్తుంది. ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. నేను ఎప్పుడు నటన నుండి వైదొలుగుతానో తెలియదు. బలవంతంగా వీడాల్సి రావచ్చు. నేను ఏ విషయాన్నైన కూడా తేలికగా తీసుకోకూడదు అనుకుంటు-న్నా. ప్రేక్షకులు నా నటన గురించి ఫిర్యాదు చేస్తారేమో, అప్పుడు వైదొగలగక తప్పదు. ఒకవేళ నన్ను అంతా ఆదరిస్తున్నప్పుడే తప్పుకుంటానేమో. జీవితం చాలా విలువైనది. నేను నా కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. నా స్నేహితులు క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. అలాంటి వారిని చూసినప్పుడు జీవితం విలువ ఏంటో అర్థమవుతుంది. సమయాన్ని వృథా చేయకుండా నా లైఫ్‌లోని ప్రతిక్షణాన్ని ఆస్వాదించాలని అనుకుంటున్నా అని అజిత్ అన్నారు. తాను యాక్సిడెంటల్ స్టార్ అని అన్నాడు. రంగుల ప్రపంచంలో భాగం కావాలని తాను ఎప్పుడూ ఎ÷-లాన్ చేసుకోలేదని అనుకోకుండా నటు-డయ్యానంటూ అజిత్ అన్నారు. నటనపై ఎప్పుడు దృష్టి పెట్టలేదు. యాక్సిడెంటల్ స్టార్‌ని నేను. స్కూల్ చదువుల తర్వాత ఆటోమొబైల్ రంగంలో పని చేసాను??? అని అజిత్ తెలిపారు. 18 ఏళ్లు ఉన్నపుడు రేసింగ్ స్టార్ట్ చేశాను. రేసింగ్ ఖర్చుతో కూడుకున్న పని అవ్వటంతో మా అమ్మానాన్నలు ఆర్థికంగా నాకు అంతగా సపోర్ట్ చేయలేకపోయారు. అయిన నేను వెనక్కి తగ్గలేదు. ఓ రోజు నేను రేస్ ట్రాకులో ఉండగా.. మోడల్ కోఆర్డినేటర్ నా దగ్గరకు వచ్చి మోడలింగ్‌లో ఆసక్తి ఉంటే తనను కలవమని ఓ కార్డ్ ఇచ్చి వెళ్లాడు. రేసింగ్ కోసం డబ్బులు వస్తాయి కాబట్టి ఓకే చెప్పాను. మోడలింగ్‌లో వచ్చిన డబ్బుల్ని రేసింగ్ కోసం వాడేవాడిని. ఓ సారి తెలుగు సినిమా ఆడిషన్‌కు కాల్ రాగా, నాకు తెలుగు రాదు కాబట్టి నేర్చుకున్నా. మా కుటు-ంబానికి సినిమాలతో అస్సలు సంబంధం లేదు కాబట్టి వారు భయపడ్డారు. వారికి నచ్చజెప్పి సినిమాల్లోకి వెళ్లా. వ్యాపారంలో బాగా దెబ్బతినటం వల్ల నేను సినిమాల్లోకి వచ్చాను.. నా యాస కారణంగా కూడా చాలా విమర్శలు కూడా ఎదుర్కొన్నాను. పట్టు-దలతో అన్నిటిపై పట్టు- సాధించాను. సినిమాల విషయంలో ఎంతో నిజాయితీగా ఉన్నాను అంటూ అజిత్ పేర్కొన్నారు.

## విజయ్ దేవరకొండ 'కింగ్డమ్' నుంచి అదిరిపోయే పోస్టర్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్డమ్'. జాతీయ అవార్డు గ్రహీత దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ ఈ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో విజయ్ సరసన యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ మూవీలో రౌడీ బాయ్ సరికొత్త లుక్ లో కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్, ఇంటెన్స్ టైటిల్ టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ నెల 29న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి మరో వైల్డ్ పోస్టర్‌ను విడుదల చేశారు. కింగ్డమ్ మాసం పరిపాలించడానికి సిద్ధంగా ఉంది అనే క్యాప్షన్‌తో కొత్త పోస్టర్‌ను మేకర్స్ పంచుకున్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక, ఈ చిత్రంపై రౌడీబాయ్ ఫ్యాన్స్ చాలా ఆశలుపెట్టుకున్నారు. ఇటీవల కాలంలో ఆయన నటించిన సినిమాలు బాక్సాఫీస్ దగ్గర తీవ్రంగా నిరాశపరచడంతో ఈ సినిమాతో స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.

